
శివ్వంపేటలో సీసీరోడ్డు కోసం కాలనీలో పరిశీలిస్తున్న జడ్పీటీసీ

## అభివృద్ధి పనులకు సహకరించాలి

శివ్వంపేట, అక్టోబర్ 5: శివ్వంపేట 12వ వార్డులో రూ.4 లక్షల నిధులతో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించేందుకు గురువారం కాలనీలోని మట్టిరోడ్డును జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. త్వరలోనే పనులు పూర్తి చేసి కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ భాస్కర్, ఉప సర్పంచ్ పద్మవెంకటేశ్, గ్రామకమిటీ అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


విద్యావలంటరీకి వేతనం అందజేస్తున్న బండారి గంగాధర్

## విద్యావలంటీర్‌కు వేతనం అందజేత

శివ్వంపేట, అక్టోబర్ 5: శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలోని విద్యావలంటీర్ అరుణకు రెండు నెలల వేతనాన్ని బీఆర్‌ఎస్ మండల కోశాధికారి, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ గురువారం అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో గంగాధర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి నెలా వేతనం చెల్లిస్తానని విద్యావలంటీర్‌ని నియమించిన విషయం విదితమే. విద్యాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజు, ఎస్‌ఎంసీ చైర్మన్ మధు, వెంకటేశ్, బీజీఆర్ సభ్యులు నాగరాజు, సతీశ్, హనుమంతు, శ్రీనివాస్, రవీందర్, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


చండూర్ నుంచి మెదక్ తరలివెళ్తున్న కురుమ సంఘం సభ్యులు

## కేసీఆర్‌తోనే గొల్లకురుమలకు గుర్తింపు

చిలిపిచెడ్, అక్టోబర్ 5: జిల్లా కేంద్రమైన మెదక్‌లో జిల్లా కురుమ సంఘం భవనం ప్రారంభోత్సవానికి చిలిపిచెడ్ మండలం నుంచి కురుమ సంఘం సభ్యులు భారీ సంఖ్యలో తరలివెళ్లినట్లు మండల కురుమ సంఘం అధ్యక్షుడు పెద్దగొల్ల శ్రీహరి తెలిపారు. గురువారం మెదక్‌కు చిలిపిచెడ్‌తో పాటు చండూర్, చిట్కుల్, సోమక్కపేట తదితర గ్రామాల నుంచి కురుమ సంఘం సభ్యులు తరలివెళ్లారు. అనంతరం అధ్యక్షుడు శ్రీహరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే గొల్లకురుమ సభ్యులను రాష్ట్రంలో సరైన గుర్తింపు వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం కురుమ సంఘం సభ్యులను గురించి గొర్రెలు, జిల్లా కేంద్రంలో కురుమ సంఘం భవనం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు మల్లేశం, నర్సింహులు, నాందేవ్, గణేశ్, కృష్ణ, స్వామి, శంకరయ్య పాల్గొన్నారు.


బతుకమ్మల చీరెలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్, వైస్ చైర్మన్, కమిషనర్,


వెల్దుర్తిలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్వరూప, జడ్పీటీసీ

# ఆడబిడ్డలకు సర్కారు సారె

**● తీరొక్క రంగులతో మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ ● ఆడపడుచులు మెచ్చేలా 250 డిజైన్లతో చీరెలు ● మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్**

రామాయంపేట/చిలిపిచెడ్/కొల్చారం/చిన్నశంకరంపేట/మెదక్‌రూరల్/వెల్దుర్తి, అక్టోబర్ 5: తెలంగాణ సర్కారు ప్రభుత్వకానుకగా ఏటా ముఖమంత్రి కేసీఆర్ తీరొక్క రంగులతో మహిళలు మెచ్చేలా బతుకమ్మల చీరెలను అందిస్తున్నారని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, కమిషనర్ ఉమాదేవి పేర్కొన్నారు. గురువారం రామాయంపేట మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చేతుల మీదుగా మహిళలకు బతుకమ్మల సారెలను అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు మెచ్చేలా 250 డిజైన్లు గల చీరెలను అందించింది. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా మహిళలకు తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగకు సర్కారు కానుకగా అందిస్తున్నది. రామాయంపేట మున్సిపల్ వ్యాప్తంగా అన్ని వార్డుల్లో ప్రతి ఇంటికి 18 ఏండ్లు దాటిన ప్రతి మహిళలకు బతుకమ్మ సారెను అందిస్తామన్నారు. పట్టణంలో మొత్తం 5,640 బతుకమ్మల చీరెలు రావడం జరిగిందని ప్రతి ఒక్కరికీ బతుకమ్మల చీరెలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనువాస్, కౌన్సిలర్లు, ఆర్పీలు, సిబ్బంది ఉన్నారు.

☛ బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు ప్రభుత్వం కానుకగా చీరెలను అందజేస్తుందని ఎంపీపీ వినోదాదుర్గారెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలు లక్ష్మీదుర్గారెడ్డి, ఎంపీడీవో శశిప్రభ అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిలిపిచెడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులను గౌరవించాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ పండుగకు చీరెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రమేశ్, ఉప సర్పంచ్ హన్మంత్, గ్రామ కార్యదర్శి కృష్ణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

☛ తెలంగాణ ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ పండుగకు సర్కారు సారెలను పంపించిందని కొల్చారం ఎంపీపీ మంజుల, యేనగండ్ల సర్పంచ్ వీరారెడ్డి అన్నారు. మండల పధిలోని యేనగండ్లలో ఎంపీపీ, సర్పంచ్ గురువారం మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్త, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కొంగోడులో సర్పంచ్ మంజుల సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ఉదయ వేమారెడ్డి బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కృపాకర్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

☛ ఆడబిడ్డలకు ప్రభుత్వ కానుకగా బతుకమ్మ పండుగకు సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలను అందిస్తున్నారని సర్పంచ్ మీనా తెలిపారు. గురువారం మండల పరిధిలోని గజగట్లపల్లిలో మహిళలకు సర్పంచ్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగి 18 ఏండ్లు నిండిన మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకుడు రవీందర్ మహిళలు పాల్గొన్నారు.

☛ మహిళలకు తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండగ కానుకగా చీరెలు అందజేస్తున్నదని చిట్యాల సర్పంచ్ వెంకటేశం అన్నారు. గురువారం చిట్యాలలో సర్పంచ్ వెంకటేశం లబ్ధిదారులకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు.

☛ మహిళలకు ఎంతో ఇష్టమైన బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద దిక్కులా మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నారని ఎంపీపీ స్వరూప, జడ్పీటీసీ రమేశ్‌గౌడ్‌లు అన్నారు. గురువారం వెల్దుర్తి ఎంపీపీ కార్యాలయంలో బతుకమ్మ చీరలను ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, వెల్దుర్తి, మాసాయిపేట మండలాల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డిలతో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, పాల్గొన్నారు.


చిలిపిచెడ్‌లో చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వినోద


యేనగండ్లలో చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మంజుల


బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ మీనా

## గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందజేత

రామాయంపేట, అక్టోబర్ 5: తెలంగాణ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం 'గృహలక్ష్మి' పథకాన్ని ప్రవేశపెట్టిందని అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.3 లక్షలను అందిస్తుందని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. గురువారం రామాయంపేటలోని గృహలక్ష్మి పథకం కింద మంజూరైన 12 మంది లబ్ధిదారులకు ఆయన పత్రాలను అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'గృహలక్ష్మి' పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వంత స్థలం ఉన్న ఇల్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు వెంటనే తమ స్వంత స్థలంలో ఇళ్లు నిర్మించుకోవచ్చని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రామాయంపేటకు 12 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, కమిషనర్ ఉమాదేవి, మేనేజర్ శ్రీనువాస్, కౌన్సిలర్ సుందర్‌సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు దేవుని రాజు, శ్యాంసుందర్, మహేశ్ తదితరులు ఉన్నారు.


గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు

## మైనంపల్లి అనుచరుడు బీఆర్‌ఎస్‌లో చేరిక


మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వేణుమోహన్

మెదక్ అర్బన్, అక్టోబర్ 5: మైనంపల్లికి ముఖ్య అనుచరుడిగా సుమారు 15 ఏండ్లుగా కొనసాగుతున్న మెదక్ పట్టణానికి చెందిన బట్టి వేణుమోహన్ గురువారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సీఎస్‌ఐ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాడు. ఈ సందర్భంగా వేణుమోహన్ మాట్లాడుతూ... ఎన్నో ఏండ్లుగా అభివృద్ధి చెందని మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గెలిచిన తర్వాతే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు.

## క్రీడారంగానికి ప్రభుత్వం పెద్దపీట

చిలిపిచెడ్, అక్టోబర్ 5: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడారంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని గౌతాపూర్ సర్పంచ్ నదరి స్వరూపావిఠల్ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో యువకులకు క్రీడాసామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వరూప మాట్లాడుతూ గ్రామాల్లో యువతకు వివిధ క్రీడల్లో నైపుణ్యం ఉన్నప్పటికీ సరైన అవకాశాలు లేకపోవడంతో గుర్తింపు కోల్పోయారని, గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో క్రీడామైదానాలు ఏర్పాటు చేసిందన్నారు. క్రీడా సామగ్రిని యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దుర్గా, ఉప సర్పంచ్ అక్షయగోవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, యువకులు పాల్గొన్నారు.


క్రీడాకారుల 'కేసీఆర్ స్పోర్ట్స్ కిట్' అందజేస్తున్న సర్పంచ్

## సంపాదనలో సగభాగం సేవా కార్యక్రమాలకే..

శివ్వంపేట, అక్టోబర్ 5: మండలంలోని దంతాన్‌పల్లిలో గురువారం జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా సొంత ఖర్చులతో బోరుబావి తవ్వకం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మహేశ్ మాట్లాడుతూ దంతాన్‌పల్లిలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద తాగునీటి సమస్య ఉందని సర్పంచ్ కన్నారం దుర్గేశ్, ఉప సర్పంచ్ ములుగు నాగేశ్వరరావు తెలుపడంతో వెంటనే నూతన బోరును వేయించడం జరిగిందన్నారు. సంపాదనలో సగభాగం సామాజిక సేవా కార్యక్రమాలకు చేయాలనే లక్ష్యంతో మండలంలోని చాలా గ్రామాల్లో సొంత ఖర్చులతో నూతన బోర్లు, ఎల్‌ఈడీ లైట్లు, యువకులకు క్రీడా కిట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ఇందిరా శ్రీనివాస్, బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


దంతాన్‌పల్లిలో బోరుబావిని తవ్విస్తున్న జడ్పీటీసీ మహేశ్